ఆంధ్రప్రదేశ్‌లో అద్భుత ఆవిష్కరణే సీప్లేన్

- ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మల్లన్న స్వామిని దర్శించుకున్న ఏపీ సీఎం బాబుతో మంత్రులు ఎమ్మెల్యేలు

శ్రీశైలం, నవంబర్ 9 : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీశైల మహాక్షేత్రానికి వచ్చే యాత్రికులకు మరిన్ని అధునాతన సేవలందించుడంలో భాగంగా చేపట్టిన అద్భుత ఆవిష్కరణే సీ ప్లేన్ ప్రారంభిం చుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పౌర విమాన యాన మంత్రిత్వ శాఖ ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీ ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి శ్రీశైల క్షేత్రానికి బయలుదేరి సుమారు 40 నిమిషాలలో పాతాళగంగ వద్ద సుర క్షితంగా ల్యాండింగ్ అయ్యారు. రోప్ వే ద్వారా క్షేత్రానికి చేరుకున్న వారికి ఏపీ మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేశ్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఎంపీ బైరెడ్డి శభరి, ఎమ్మెల్యేలు ఆహ్వానం పలుకగా దేవా దాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులచే పూర్ణకుంభ స్వాగతం పలుకుతూ ఆలయ ప్రవే శం చేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారికి పం చామృతా భిషేకం, బిల్వార్చనలు చేసి అమ్మవారిని దర్శిం చుకున్నారు. అనంతరం ప్రాకార మండపంలో వేదాశీర్వ చనాలు వల్లించి స్వామిఅమ్మవార్ల తీర్థప్ర సాదాలు, పరిమళ విభూది, శేషవ స్త్రాలు, చిత్ర ప టాన్ని అందించారు. అనంతరం పాతాళగంగ రోప్ వే వద్ద ఏర్పాటు చేసిన విలేక రు ల సమావేశంలో క్షేత్ర అభివృద్ధికి చేపట్టబో యే ప్రణా ళికలను వివరించారు. అనంత రం సీ ప్లేన్ ద్వారా విజయవాడకు తిరుగు ప్రయా ణము య్యారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఉమ్మడి జిల్లాల ప్రత్యేకాధికారి ఐఏఎస్ రవి
- గ్రామాల్లో సర్వేను ప్రారంభించిన అధికారులు

కల్వకుర్తిరూరల్/అమ్రాబాద్/ఉప్పునుంతల/తిమ్మాజిపేట/కొల్లాపూర్ రూరల్/బిజినేపల్లి/వెల్దండ/బల్మూరు/కోడేరు/లింగాల/తాడూరు/చారకొండ/ఊర్కొండ, నవంబర్ 9 : సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని అధికారులు పకడ్బం దీగా నిర్వ హించాలని ఉమ్మడిజిల్లాల ప్రత్యేకాధికారి ఐఏఎస్ రవి, అదనపు కలెక్టర్ దేవస హాయం సూచించారు. శనివారం పట్టణంలో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లాల ప్రత్యేకాధికారి, తర్నికల్‌లో నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పరి శీలించారు. గ్రామాల్లో ప్రతిఇంటి నుంచి కుటుంబ సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. అంతకుముందు కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు సామగ్రి పంపిణీ చేశారు. అలాగే సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు పారదర్శకంగా నిర్వహించాలని అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు వెంకటయ్య, బాలచంద్రసృజన్ శనివారం అవగాహన కల్పించారు. అమ్రాబాద్ మండలంలో 10, 768 ఇండ్లు, పదర మండలంలో 5,450 ఇండ్లు ఉన్నాయని ప్రతి కుటుంబం సర్వే ను పూర్తి బాధ్యతతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పదర మండలంలో సర్వే నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆర్డీవో మాదవి ఆకస్మి క తనిఖీ చేశారు. అమ్రాబాద్ మండలంలో మొదటి రోజు 158ఇండ్ల సర్వే నిర్వహించగా, పదర మండలంలో 90 ఇండ్ల సర్వే నిర్వ హించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఉప్పునుంతల మండలంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభంకాగా మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి సర్వేకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. అనంతరం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేప ట్టారు. అదేవిధంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఎంపీడీవో లక్ష్మీదేవి, తాసీల్దార్ రామకృష్ణయ్య ఎన్యుమరేటర్లకు సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన సామగ్రిని అందజేసి సర్వే చేసే తీరును వివరించారు. మండల కేంద్రంతోపాటు, గుమ్మకొండ, బాజీపూర్‌లో సర్వే జరుగుతున్న తీరును నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ పరి శీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే కొల్లా పూర్ మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబం ధించి ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు దిశా నిర్దేశం చేసి సామగ్రి అంద జేశారు. శనివారం కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో సర్వే చేపట్టారు. బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆర్డీవో సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించాలన్నారు. వెల్దండ మండలంలో సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకా ధికారి రవి అన్నారు. శనివారం మండల కేం ద్రంలో పలు వు ఇంటివద్దకు వెళ్లి ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వే తీరును పరి శీలించారు. బ ల్మూరు మండలంలోని ప్రజలు ఇంటింటి సమ గ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివా స్‌రెడ్డి అ న్నారు. కోడేరు మండల పరిషత్ కార్యాలయం లో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన సామగ్రిని ఎంపీడీవో శ్రావణ్ కుమార్ ఎన్యుమరేటర్లకు అందజేసి సర్వే చేసే విధానాన్ని వివరించారు. లింగాలలో సమగ్ర కుటుంబ సర్వేను నోడల్ అధికారి సీతారాం పరిశీలించారు. సర్వే సమయంలో కుటుంబ సభ్యుల సమాచారాన్ని పూర్తిగా తీసుకొవాలన్నారు. తాడూరు మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాల్లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను తాసీల్దార్ కిరణ్మయి పరిశీలించారు. అలాగే చారకొండ, ఊర్కొండ మండల కేంద్రాల్లో తాసీల్దార్ సునీత, ఎంపీడీవో ఇసా కొస్సేన్, ఎంపీడీవో కృష్ణయ్య సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను, మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌షేక్, తాసీల్దార్ ఇబ్రహీం, అమ్రాబాద్ మండల ప్రత్యేకాధికారి రజినీ, తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఏఈ రుక్మాంగద, సందీప్, ఏపీవో రఘు, ఈసీ రేణయ్య, ఆర్డీవో మాదవి, ఎంపీడీవో మోహన్‌లాల్, ఎంపీవో నారాయణ, ఎంఈవో చంద్రశేఖర్, ఎంఈవో సత్యనారాయణశెట్టి, డీఎల్‌పీవో రాములు, ఆర్డీవో బాన్సిలాల్, తాసీల్దార్ విష్ణువర్ధన్, ఎంపీడీవో మనో హర్, ఎంపీడీవో ఖతలప్ప, తాసీల్దార్ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి మహేశ్, ఆర్డీవో శ్రీనివాసులు, తాసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపిడీవో సత్యపాల్ రెడ్డి ఎంపీవో నర్సిరెడ్డి, తాసీల్దార్ శ్రీకాంత్, తాసీల్దార్ విజయ్‌కుమార్, డీటీ జయలక్ష్మీ, ఎంపీడీవో ఆంజనే యులు, పంచాయతీ కార్యదర్శి వీరస్వామి, నోడల్ ఆఫీసర్ రామార్జున, ఎంపీవో వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ వెంక టగౌడ్, తాసీల్దార్ రాంకోటి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్, ఎంఈవో మురళీమో హన్ పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

బిజినేపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో

కోడేరు : సర్వే మెటీరియల్‌ను అందజేస్తున్న అధికారులు

జాబితాను సక్రమంగా చేపట్టాలి

- కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్

ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో బన్సీలాల్

కోడేరు, నవంబర్ 9 : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, ఓటర్ల జాబితాలను సక్రమంగా నిర్వహించాలని కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే, నూతన ఓటర్ల జాబితాప్రత్యేక కార్యక్రమాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వ హిస్తున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం నుంచి సమగ్ర కుటుంబ సర్వే ను కొనసా గిస్తున్నట్లు వివరించారు. సర్వే సిబ్బంది వచ్చినప్పుడు ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదారు పాసుబుక్కు, బ్యాంక్ పాసుబుక్క్ చూపించాలని కోరారు. ఆయన వెంట మండ ల ప్రత్యేకాధికారి సురేందర్‌సింగ్, తాసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో శ్రావణ్‌కుమార్, ఆర్ఐలు సురేందర్, జంబులయ్య ఉన్నారు.

నిబద్ధతతో సర్వే ప్రక్రియను పూర్తి చేయాలి

తెలకపల్లి మండలంలో సర్వే వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 9 : సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమ గ్ర కుటుంబ సర్వే నిర్వ హణపై పలు సూచన లు, సలహాలను అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమా వేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సంతోష్ హాజర య్యారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తి చేసుకొని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమ వుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యుమరేటర్లు పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలని ఉపముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వ హించాలని, దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యుమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేకాధికారులు పర్య వేక్షణ చేయాలని ఆదేశించారు.

సర్వే వివరాలు సేకరించిన కలెక్టర్

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా తెలకపల్లి మండలంలోని చిన్న ముద్దునూర్, రాంరెడ్డిపల్లిల్లో జరుగుతున్న సర్వేను కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. చిన్న ముద్దునూర్‌లో వేమిరెడ్డి బుచ్చారెడ్డి ఇంటి వద్ద సిబ్బంది నమోదు చేసిన సర్వే వి వరాలను పరిశీలించారు. రాంరెడ్డిపల్లిలో గజ్జోజి లింగమూర్తి ఇంటి వద్ద కుటుంబ సభ్యుల వివరాలను కలెక్టర్ స్వయంగా సర్వే ఫామ్‌లో నమోదు చేశారు. ప్రారంభమైన ఇంటింటి సర్వేలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటిని సర్వే మొదలు పెట్టాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయించే ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో గోపా ల్, డీఈవో గోవిందరాజులు, డీఆర్‌డీఏ చిన్నఓబులేసు, సీపీవో లక్ష్మయ్య, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి రాంలాల్, తాసీల్దార్ జాకీర్‌అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

ఓటర్ల నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో

కల్వకుర్తి రూరల్, నవంబర్ 9 : 18 ఏండ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకుని ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాల ని ఆర్డీవో శ్రీను అన్నారు. శనివారం కల్వకుర్తి పట్ట ణంలోని ఆయా పోలిం గ్‌కేంద్రా ల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయినింగ్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌షేక్, తాసీల్దార్ ఇబ్రా హీంలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ కంపెయినింగ్‌కు యువతీ, యువకులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమలో డీటీ అనిత, బీఎల్ వోలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఊర్కొండ, నవంబర్ 9 : బాధిత కుటుం బాలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని రాచాలపల్లి ఉపసర్పంచ్ పర శురా ములు తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాచర్లలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి కుమారుడి పుట్టిన రోజువేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సభలను విజయవంతం చేయాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 9 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నుంచి నిర్వహించనున్న టీయూ టీఫ్ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని టీయూ టీఫ్ జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శైలం, రవీందర్, పోశయ్య కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబా ద్‌లో నిర్వ హించే మహాసభలకు ఉపా ధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతులకు సాగునీరు ఇవ్వాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లి, నవంబర్ 9 : మంత్రి జూపల్లి కృష్ణారా వు చిత్త శుద్ధి ఉంటే మల్లేశ్వరం లిఫ్ట్ ఇరి గేషన్‌ను పూర్తి చేసి రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగు నీరు ఇవ్వాలని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ విజయరామారావు, నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, మంత్రి గా జూపల్లి మండలంలో చేసిన అభివృ ద్ధి శూన్యమన్నారు. పెంట్లవెల్లి–ఎంగంపల్లి గ్రా మాల మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మించాలని మల్లేశ్వరం, ఎంగంపల్లి తండాల ప్రజలు మంత్రి జూపల్లికి ఎన్నోసార్లు మొర పెట్టుకుం టే.. కాలయాపన చేశారని ఆరో పించారు. వాగు దాటేందుకు ఆయా గ్రామాల ప్రజ లు పడుతున్న కష్టాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రూ.9.65కోట్లను మంజూరు చేయించి చెక్‌డ్యాంతోపాటు, హై లెవల్ వంతెన నిర్మించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందన్నారు. మల్లేశ్వరం గ్రామం చెంతనే కృష్ణానది ప్రవహిస్తున్నా తాగునీటి తోపాటు రైతులు సాగు చేసు కోవ డానికి నీరు లే దని అప్పటి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా మల్లేశ్వరం గ్రా మంతోపాటు మంచాలకట్ట, ఎంగంపల్లి తం డా గ్రామాల రైతులకు సైతం వ్యవసాయం చే సుకోవ డానికి సాగునీరు అందించేలా కేసీఆర్ సహకారంతో మల్లేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ ఏర్పాటు కోసం రూ. 33కోట్లు మం జూరు చేయించి 07-10-2023 ఆక్టోబర్ 7న అధికారికంగా చీఫ్ ఇరిగేషన్ అధికారులతో కలిసి మల్లేశ్వరం గ్రామంలో భూమి పూజ చేశారు. పనులు ప్రారం భించే లోపే ఎన్నికల కోడ్ రావడంతో లిఫ్ట్‌ఇరి గేషన్ పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం మంత్రి జూపల్లి చిత్తశుద్ధితో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజా, కొల్లా పూర్ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ రఫీ, నాయకులు అబ్దుల్ ఉస్సేన్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తాం

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 9 : మాజీ మంత్రి కేటీఆర్‌ను అరెస్టు చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందో ళనలు చేస్తామని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్య క్షుడు కుమార్ మాదిగ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం మంత్రి ఉన్నాడా అని ప్రశ్నించారు. కేటీఆర్‌ను ఎందుకోసం అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో ఎమ్మెల్యేలు, మంత్రులను విదేశాలకు పంపించి ఎంజాయ్ చేయిస్తు న్నావని పేర్కొన్నారు.

విద్యార్థులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు ప్రవీణ్ గౌడ్

అచ్చంపేట టౌన్, నవంబర్ 9 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, విద్యార్థుల పాలిట శాపమైందని బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో అడుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని, విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కళా శాలలు, పాఠశాలలో భోజన కార్యక్రమాలు చేపడితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దూరం చేసి పెట్టే భోజనంలో కూడా నాణ్యత లోపిస్తున్నదని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో చెలగాటమాడకుండా వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా దశరథం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 9 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఇంజమూరి దశరథం ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల సంఘం సమావే శం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశా ల అతిథి అధ్యాపకుల సంఘం గౌరవ అ ధ్యక్షుడిగా సతీష్‌కుమార్, జిల్లా కన్వీనర్‌గా ముజా ఫ్, అధ్యక్షుడుగా ఇంజమూరి దశర థం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మనో జ్‌కుమార్, కోశా ధికారిగా నరే శ్ ఎన్నికయ్యారు. వచ్చిన జిల్లా అతిథి అధ్యాపకులు వారందరినీ అభినందించి శుభా కాం క్షలు తెలిపారు.

చేగుంటలో రెండు ఇళ్లల్లో చోరీ

తిమ్మాజిపేట, నవంబర్ 9 : మండలంలోని చేగుంటలో తాళం వేసి ఉన్న రెండు ఇండ్లల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఎస్సై నరేందర్ రెడ్డితెలి పి వివరాల మేరకు గ్రామానికి చెందిన ఏ.వాసన్న ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి పెండ్లి వెళ్లాగా, అలాగే కృష్ణయ్య తన కుటుంబంతో కలిసి కురుమూర్తి జాతరకు వెళ్లాడు. ఆ సమయంలో దొంగలు వాసన్న ఇంట్లో తులం బంగారం, 13 తులాల వెండి, రూ. 30వేల నగదును ఎత్తు కెళ్లారు. కృష్ణయ్య ఇంట్లో రూ.17వేలు, వెండి గోలుసులు చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరి

- జిల్లా టీకాధికారి రవికుమార్‌నాయక్

టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి

బిజినేపల్లి, నవంబర్ 9: ప్రాణాంతక వ్యాధుల నివారణకు గర్భిణులు, చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా టీకాధికారి రవికుమార్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మంగనూరు, గంగారం ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి శిశువుకు వంద శాతం వ్యాధి నిరో ధక టీకాలను తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించారు. అదేవి ధంగా ప్రధాన మంత్రి స్వస్థ్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించి గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సులో చన, తేజ శ్విని, రాజేశ్వర్, యాద గి, నగేశ్, విజయలక్ష్మి, చంద్రశేఖర్, శశికళ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పనులకు పిల్లలను తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

- తాడూరు ఎస్సై గురుస్వామి

తాడూరు, నవంబర్ 9 : పత్తి చేను పనులకు పిల్లలను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై గురు స్వామి అన్నారు. శనివారం తాడూరు పోలీస్‌స్టేషన్ ఎదుట రహదారిపై పత్తి చేను పనులకు వెళ్తున్న ఆటోలను పోలీస్ శాఖ, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, కోనేరు ఎన్‌జీవో ఆధ్వర్యంలో తని ఖీ నిర్వహించారు. ఆటోల్లో పత్తి చేను పనులకు తరలిస్తున్న పిల్లల తల్లిదండ్రులకు అవగా హన కల్పించారు. 18 సంవత్సరాలపు పిల్లలను పనులకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పిల్లలందరినీ పాఠశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తు తీర్చిది ద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ బాలకి ష్టయ్య గౌడ్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సూపర్ వైజర్ సురేశ్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్ జాకీర్, శ్రీనివా స్‌యాదవ్ పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నాగర్‌కర్నూల్, నవంబర్ 9 : నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామ శివారులో ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల తెలిపిన మేరకు లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన పసుపుల జగదీశ్(22) కల్వకుర్తిలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. స్వగ్రామం నుంచి కల్వకుర్తికి వచ్చివెళ్లేందుకు జగ దీశ్‌కు రోజూ ఇబ్బంది కావడంతో బిజినేపల్లి మండలం బోయాపూర్‌లోని తన అమ్మ మ్మ వద్ద ఉంటూ కళాశాలకు వచ్చిపో యేవా డు. శుక్రవారం చెన్నంపల్లికి వెళ్తునాని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన జగదీశ్ మంతటి గ్రామ శివారులోని కాల్వ వద్దగల చెట్టుకు ఉరేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందాడని తెలిపారు. గమనించిన మంతటి గ్రామస్తు లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు చెన్నంపల్లికి చెందిన వాడిగా గుర్తించారు. మృత దేహాన్ని జనరల్ దవాఖానకు తరలించి మృతుడి తండ్రి ప సుపుల లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసు కొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

వెల్దండ, నవంబర్ 9 : బీఎల్వోలు ఓటర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, 18ఏండ్ల పై బడిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని తాసీల్దార్ కార్తీ క్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలో మృతి చెదిన పేర్లు, ఫొటోలు తప్పులుగా పడ్డ వారిని గుర్తించి జాబితా తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో నయాబ్ తాసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలుడు మృతి

నిశాంత్‌గౌడ్

తాడూరు, నవంబర్ 9 : విద్యుతా ఘాతంలో ఓ బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఐతోల్‌లో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు శనివారం ఎల్లా గౌడ్, సుజాత దంపతుల మూడో కుమారుడు నిశాంత్‌గౌడ్(7) అక్కతోపాటు టీవీ చూస్తూ లైట్ పెట్టేందుకు ఎయిర్ కూల్‌పైకి ఎక్కి ప్లగ్గులో వైర్లు పెడుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షా క్‌కు గురై నిశాంత్ మృతి చెందాడు. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చడంతో ఇంటికి చేరు కొని పరిశీలించగా నిశాంత్ అప్పటికే మృతి చెందాడు. కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోధనలు మిన్నం టాయి. ఈ ఘటనకు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. మృతి చెం దిన నిశాంత్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇందుమతి, లక్ష్మయ్య గ్రామస్తులు కోరారు.

అనుచిత వ్యాఖ్యాలు తగదు

వంగూరు, నవంబర్ 9 : మూసీ పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలు తగదని బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎప్పటిలాగానే బీఆర్ఎస్ నేతలపై బూతు పురాణం మాట్లాడి పలుచనయ్యారన్నారు. మూసినది వెంట చేపట్టిన పాదయాత్రలో రైతులకు మేలు జరిగే విధంగా ఏదైనా ప్రకటన చేస్తారనకుంటే అది రాజ కీయ యాత్ర లానే కొనసా గిందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర|సెల్: 6281742143
NTK-335017

WANTED
★ Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748